
బాణాపురంలో హరినామ సంకీర్తనంలో పాల్గొన్న భక్తులు

## బాణాపురంలో అఖండ హరినామ సంకీర్తనం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : పట్టణ కేంద్రంలోని బాణాపురం హనుమాన్ దేవాలయంలో శనివారం ఘనంగా అఖండ హరినామ సంకీర్తన వేడుకలు జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు 18అధ్యాయాలు భగవద్గీత పారాయణాల హవనం చేస్తున్నారు. యాదగిరిగుట్ట, కొడవటూరు సిద్ధులగుట్ట వంటి పుణ్యక్షేత్రాల నుంచి వచ్చే స్వామిజీల నేతృత్వంలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వచ్చే డిసెంబర్ 24వ తేదీ వరకు హరినామ సంకీర్తనం కొనసాగుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## వీగిన అవిశ్వాసం

నర్మెట, అక్టోబర్ 21 : నర్మెట పీఏసీఎస్ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం కోరం సభ్యులు హాజరుకాకపోవడంతో వీగిపోయినట్లు డీసీవో వై రాజేందర్‌రెడ్డి తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డిపై 9మంది సభ్యులు పలు ఆరోపణలు చేస్తూ సెప్టెంబర్ 29న డీసీవో వై.రాజేందర్‌రెడ్డికి అందించారు. దీంతో వారు అక్టోబర్ 3వ తేదీన అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టి 21వ తేదీన బలనిరూపణ చేసుకోవల్సిందిగా ఉపేందర్‌రెడ్డికి నోటీసులు అందించారు. శనివారం ఉదయం బలనిరూపణ సమావేశం ఏర్పాటు చేయగా సభ్యులు హాజరుకాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు డీసీవో ప్రకటించారు. సూపరింటెండెంట్ శంకర్‌నాయక్, సీఈవో కొన్నె వెంకటయ్య, సిబ్బంది మల్లయ్య, శివ, కేశవులు పాల్గొన్నారు.

## కుమ్మరుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉపేందర్

నర్మెట, అక్టోబర్ 21 : కుమ్మరుల సంఘం రాష్ట ఉపాధ్యక్షుడిగా మండలంలోని హన్మంతాపూర్‌కు చెం దిన రాయరపు ఉపేందర్‌ను నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ శనివారం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రా యారపు ఉపేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## 27లీటర్ల గుడుంబా పట్టివేత

తరిగొప్పుల, అక్టోబర్ 21 : మండలంలోని బొత్తలపర్రె గ్రామంలో శనివారం సాయంత్రం గుడుంబా స్థావరంపై దాడులు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వాంకుడోత్ తిరుపతి, వాంకుడోత్ మంజుల గుడుంబా తయారు చేస్తుండగా వారి నుంచి 27లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రక్తనమూనాల సేకరణ

దేవరుప్పుల, అక్టోబర్ 21 : దేవరుప్పుల గ్రామంలో బోదె కాలు వ్యాధిగ్రస్తుల శాతం ఎక్కువగా ఉండడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. గ్రామంలో శుక్రవారం జిల్లా అధికారుల నేతృత్వంలో స్థానిక సిబ్బంది మూడు టీంలుగా విడిపోయి కొత్తవాడ, దేవరుప్పుల ప్రధాన గ్రామం, ఎస్సీ కాలనీలోని ఇళ్లకకు వెళ్లి పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. జిల్లా అధికారులు యూనస్, మోయిన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, ఉదయ్, రాజశేఖర్, రామకృష్ణ, సంపూర్ణ, వసంత, ఆశ కార్యకర్తలు జ్యోతి, పుష్ప, రమణమ్మ, శైలజ, అనిత తదితరులు పాల్గొన్నారు.


పెద్దతండా(వై)లో గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి


పల్లాకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు, ప్రజలు

# ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
- జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- పలు పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

జనగామ రూరల్, అక్టోబర్ 21 : బీఆర్‌ఎస్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దీంతో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎర్రగొల్లపహాడ్, పెద్దతండా(వై), అడవికేశ్వాపూర్, వెంకిర్యాల గ్రామాల్లో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలు, కోలాటం, డప్పుచప్పుళ్లు, డోలు విన్యాసాలు, గిరిజనుల నృత్యాలతో జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఎర్రగొల్లపహాడ్‌లో చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని, కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పల్లా మాట్లాడుతూ ఈ ప్రాంతం పోరాటాల గడ్డ అని, ఇక్కడి ప్రజలు చైతన్యవంతులన్నారు. ఆయా గ్రామాల్లోని సర్పంచులు, గ్రామ నాయకులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు వేయడానికి కృషి చేస్తానన్నారు. సీసీరోడ్లు నిర్మిస్తామన్నారు. కమ్యూనిటీ భవనాలు, క్రీడా మైదానాలు, అంగన్‌వాడీ, మహిళా సంఘాల భవనాలు నిర్మిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. దేశంలోనే ఎక్కడా రైతులకు రైతుబంధు, 24గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రాలు లేవన్నారు. ఒక్క తెలంగాణలోనే సీఎం కేసీఆర్ ఈ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కుల వృత్తులను బలోపేతం చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న మ్యానిఫెస్టోలోని సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందించేవిధంగా ఉందన్నారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానన్నారు. ప్రతి పల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి వారికి రాజకీయంగా అవకాశం కల్పించిన నాయకుడు దేశంలో సీఎం కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. తండాలు జీపీలుగా కావడంతో తమ తండాల్లో వారే సర్పంచులు, ఎంపీటీసీలు అవుతున్నారన్నారు. పలు గ్రామాల నుంచి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరి పల్లాకు కండువా వేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆఫ్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, ఎంపీపీ మేకల కళింగరాజు, మద్దూరు ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు చినబోయిన రేఖారాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు బొల్లం శారద, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు వంగాల రేణుకాశంకర్, తేజావత్ కల్యాణి వినోద్, బానోత్ స్వరూపా వెంకటేశ్, బానోత్ జయరాం, లక్ష్మీనర్సయ్య, ఎర్ర సుజాత, సానబోయిన శ్రీనివాస్, ముక్క రాజయ్య, మాజీ సర్పంచులు దండు సత్యనారాయణ, బనుక భిక్షపతి, సలేంద్ర కొమురయ్య, దేవులపల్లి రాజేంద్రప్రసాద్, వల్లామల్లేశం, మండల పార్టీ కార్యదర్శులు నిమ్మల స్వామి, ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు సుధగాని సంజీవ, అజ్మీరా స్వామినాయక్, ధర్మా జయప్రకాశ్‌రెడ్డి, నాయకులు ఏళ్ల సంతోష్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, కొండబోయిన రాజుయాదవ్, రామకృష్ణ, పాషా, పరశురాములు, హన్మంతారావు, ఉప్పలయ్య, ప్రసాద్, డానియల్, కొమ్మురాజు, సిద్ధులు, అనిల్, వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నా

### చిన్నరామన్‌చర్ల సర్పంచ్ ఖలీల్‌బేగం

బచ్చన్నపేట, అక్టోబర్ 21 : ప్రజలు తనపై నమ్మకంతో సర్పంచ్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో ఐదేళ్లుగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని చిన్నరామన్‌చర్ల సర్పంచ ఎండీ ఖలీల్‌బేగం ఆజాం తెలిపారు. శనివారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సీడీఎఫ్ నిధులు రూ.1.50లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆమె వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో వాడవడలా సీసీ రోడ్లు వేయించామన్నారు. అండర్‌డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతన్నామని తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసారి కరుణాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు గూడ నాగరాజురెడ్డి, రేణిగుంట వెంకటేశ్వర్లు, పిన్నింటి శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మ హరీశ్‌రెడ్డి, కంత్రి యాదయ్య, కిష్టయ్య, బాలయ్య పాల్గొన్నారు.


హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఖలీల్‌ఆజాంబేగం


పల్లా రాజేశ్వర్‌రెడ్డితో బీజేపీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి సహా బీజేపీ నేతలు

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన బీజేపీ నేతలు

జనగామ, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ) : బచ్చన్నపేట మండలం దబ్బగుంటపల్లి బీజేపీ సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి సహా మండల బీజేపీ నేతలు శనివారం బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిశారు. కొడవటూరు ఎంపీటీసీ నీల శైలజారమేశ్ సహా ఆయన అనుచర వర్గం పల్లాను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరంతా త్వరలో బీజేపీకి రాజీనామా చేసి గులాబీ గూటికి రానున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ బీజేపీని వీడి తమతో కలిసి పని చేసేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తనతో నేరుగా కలువొచ్చన్నారు. మధ్యవర్తులు ఎవరూ ఉండరాదన్నారు. ఏ సమస్య ఉన్నా తనను కలిసే అవకాశం ఉందన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

నర్మెట, అక్టోబర్ 21 : పోలీసుల సేవలు మరువలేనివని నర్మెట సీఐ సాయి రమణ అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ తీసి అమరవీరుల స్తూపం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్‌యాదవ్, తరిగొప్పుల, బచ్చన్నపేట ఎస్సైలు డీ నరేశ్, సతీశ్, ఆటో, జీపు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.


నర్మెటలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

# దుర్గామాత మండపాల వద్ద మహా అన్నదానం

లింగాలఘనపురం, అక్టోబర్ 21 : మండలంలోని నవాబుపేటలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో శనివారం మహాఅన్నదాన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన విగ్రహదాతలు కోల రమ్య-సదానందం దంపతులు దుర్గామాత విగ్రహాన్ని అందించగా, పూజారి రాపర్తి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రతి రోజూ రెండు పూటలా అమ్మవారికి అష్టోత్తర శతనామావళి, లక్ష్మీపూజ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు మోతె వెంకట్, ఉపేందర్‌రెడ్డి, తాండ కృష్ణ, బూడిద రాజు, కోతి నరేందర్, కోల సదానందం, శ్రీకాంత్, ఆలంశెట్టి జంపయ్య, భాస్కర్, సారయ్య, మబ్బు సాగర్, గైని సంపత్, చింతల ప్రశాంత్, ఐలపురం హరీశ్, ఏదునూరి శివ పాల్గొన్నారు.


లింగాలఘనపురం : నవాబుపేటలో అన్నప్రసాద వితరణ చేస్తున్న భక్తులు

### బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం దుర్గామాత ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలింపూర్, బచ్చన్నపేటలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించగా గ్రామస్తులు పాల్గొన్నారు. అమ్మవారికి ప్ర త్యేక పూజలు చేశారు. ఆలింపూర్‌లో గుజ్జుల కనుకారెడ్డి, చిర్ర తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం జరుగగా కా ర్యక్రమంలో రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీకాంతరెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్, యోగీశ్వర్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, కార్తీక్, రాజశేఖర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, బచ్చన్నపేట లో, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, వద్ది వెంకటయ్య, షబ్బీర్, పడిగెల కరుణాకర్‌రెడ్డి, నరేందర్, కరుణాకర్‌రెడ్డి, సందీప్, జిల్లా సందీప్, దిలీప్‌రెడ్డి, శివకుమార్, ఉమాకాంతం, జావీద్, పోచంపల్లి శ్రీనివాస్, శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.